# షాక్

శేఖరం ఈ మధ్యనే టి.వి.యస్ కొన్నాడు. దాన్ని మొదటిసారిగా నడిపినప్పుడు అతడనుభవించిన సంతోషం అంతా ఇంతా కాదు. టెన్సింగ్ నార్కే హిమాలయాలు ఎక్కినప్పుడు, రాకేష్‌శర్మ అంతరిక్షంలో తిరిగినప్పుడు కూడా అంత ఆనంద పడి వుండరేమో!? ఇప్పుడు చుట్టుపక్కల ఎక్కడికి వెళ్ళాలన్నా దానిమీదే అతడి ప్రయాణం. మోపెడ్‌ని అందరికీ చూపించాలనే ఉబలాటం కంటే దానిపై తిరగాలనే గుబులే అతడిలో ఎక్కువ.

నాలుగు నెలల క్రితం తండ్రైన తనమిత్రుణ్ణీ, ముఖ్యంగా వాడి వంశాంకురాన్ని చూడాలనీ బయల్దేరాడు. అపలెప్పుడో ఈ పని చెయ్యాల్సింది. తను రోజూ ప్రయాణమవడం; ఏదో ఒక కారణంతో ఆగిపోవడం. ఇలా జరుగుతోంది. బండికొన్నాక వాయిదా అన్నమాటే మర్చిపోయాడు. ఝాం మని ఇరవై నిమిషాల్లో అనుకున్న చోటికి చేరుకు న్నాడు. సూర్యుడు తన డ్యూటీ అయిపోయిందన్నట్లు పడమటి కొండల్లోకి జారుకున్నాడు.

"హలో! శేఖర్!... ఇన్నాళ్ళకి దయకలిగిందా!" సాదరంగా ఆహ్వానించాడు మిత్రుడు. కుర్చీల్లో కూలబడి ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. మధ్య మధ్య నవ్వులు. మళ్ళీ జోకులు. కుర్చీల్లో ఊగి పోవడాలు. శేఖర్ కుర్చీలోంచి లేచి...

"ఒరేయ్ ఫూల్! ముందు నీ జూనియర్‌ని చూడాలి" అంటూ వరండాలోంచి గదిలోకి నడి చాడు. స్టాండ్ ఉయ్యాలలోని జూనియర్ బుగ్గమీద చిటికేశాడు. ఏదో ఆలోచిస్తున్న పోజులో వున్నాడు కుర్రాడు. నీ పిసినారి తనం పోనిచ్చుకున్నావు కాదు. చీకటి పడుతోంది లైట్లెయ్యచ్చు..." నవ్వుతూ అన్నాడు శేఖర్.

"ఓ! సారీ!"

స్విచ్ ఆన్ చేసిన మరుక్షణం లైటు వెలిగింది. అంతవరకూ యోగిలా వున్న పసివాడు కాళ్ళూ చేతులు వూపుతూ ఆనందంగా కేరింతలు కొడుతున్నాడు. శేఖర్‌కి ఆశ్చర్యమేసింది.

"బల్బు వెలిగితే ఏడిదేది వరస" అన్నాడు మిత్రుడు శేఖరానికి అర్థం కాలేదు.

"అవున్నీకు తెలియదు కదూ! వీడు కోత బాబులే!"

"అంటే......?"

"వీడు పవర్‌కట్‌లో పుట్టాడు. అందుకే ఈ పట్టరాని సంబరం."

శేఖర్ అవాక్కయిపోయాడు.

—మానాప్రగడ ప్రకాశం

బాధ్యతలు విస్మరించినా, క్షమించాలి, సహనంతో సంస్కరించాలి అన్నారే కాని అతణ్ణి ఎలా శిక్షించాలో ఎవరూ చెప్పలేదు. పెళ్ళిలో అప్పగింతలు బట్టలు పెట్టించుకున్న ఏ వ్యక్తీ అతడు ఇవ్వాళ ఇలా వున్నందుకు కారణం అడగరు... మరి అల్లాంటి మీ అందరూ నేను ఇవ్వాళ ఇలా వుంటున్నందుకు కారణం అడక్కండి... నా సంస్కారం, నేను పెరిగిన వాతావరణం, నా పద్ధతి. నాకు అతని మీద విముఖత్వం, జాలి కలిగిస్తున్నాయే కానీ, అమర్యాద పరవడం తెలియచెప్పలేదు... 'ఎందుకు సహిస్తున్నావు?' అని అడిగే మీరెవ్వరూ హసించక నేనెదురు తిరిగితే నాకు ఏ రకమైన సహాయం చెయ్యరని నాకు తెలుసు... కృష్ణకు నేనెంత ఎక్కువో మీకు తెలుసు..."

కృష్ణారావుకు గుండెల్లో ఏదోమంట... ఆపై అక్షరాలు వదవలేకపోయాడు. "సర్వం వదిలి నా దగ్గరకు రా భ్రమరా!" అనగలదా తను మాత్రం... మళ్ళీ తిరిగి వెళితే తన గూడు, తన ఇల్లాలు, తన బాధ్యతలు... కవరు మడిచి మళ్ళీ తిరిగి, మళ్ళీ మడిచి ఆలోచిస్తున్నాడతను.

"అందుకే అది మోస్తోంది శిలను కదయ్యా. ఈ వివాహం అనే సాంఘిక బాధ్యతను... దీన్ని గౌరవిస్తున్న ఆ సంస్కార వంతురాలికి సంఘం ఏమిస్తోంది కన్నీళ్ళు, అమర్యాదలు తప్ప? దాని తల్లితండ్రి, అత్తమామ అందరూ భ్రమరదే తప్పంటున్నారు. దీనికి అణిగీ మణిగీ వుండటం రాదంటున్నారు. తమందర్నీ మించి అది ఎదిగిపోయిందని ఒప్పుకోడానికి ధైర్యం, విచక్షణా లేక దాని మీద నిందేసి, దిగజారుద్దామని చూస్తున్నారు... అసలది ఎందుకు డబ్బు పంపాలి? అని నువ్వన్నావు!" ఎవడి కోసం చేస్తుంది? కట్టుకున్నాక... అంటున్నాడు సొంత తండ్రి. దాని దుఃఖానికి బాధకు కేవలం భర్తే కారణం అనలేము..."

"పోనీ విడాకులు..."

"తీసుకోనందయ్యా! అయినా విడాకులు, విస్తరాకులవల్ల దానికి ఏం లాభం చెప్పు. దాని గుండెల్లో మొగవాడిచ్చే సాంఘిక భద్రత, జీవన వాంఛ చంపేశాడయ్యా అతడు... నేనే అప్పుడప్పుడు వెళ్ళి చూసొస్తాను దాన్ని... దాని పద్ధతి దానిదే..."

"మాస్టారూ... భ్రమర అడ్రసు..." కవరు విప్పుతూ అన్నాడు కృష్ణారావు."

"ఒద్దు కృష్ణా! నువ్వుదానికెంత ఎక్కువో నాకు తెలుసు... మొగవాడివి... నీకు దాని పునః పరిచయం మనశ్శాంతి ఇస్తుందేమో కానీ, దాని స్థితిలో నీ ఆరాధన దాన్ని ఆవేదన పెడుతుంది. దాని భావాలు దాచుకోలేక, చెప్పుకోలేక... ఒద్దు... భ్రమరను అలా శిక్షించవద్దు మన ప్రేమతో కృష్ణా!"

"మాస్టారూ!" అతని గొంతులో ఉద్వేగం... ఎంత అర్థం చేసుకున్నా పితృహృదయం.

"భ్రమరలాంటి ఆడపిల్ల వుండాలని కోరుకునే వారు అందరూ దాని చిన్నప్పుడు. కానీ ఈ ఊరు, ఈ దేవుడు, దాని వాళ్ళు, దాన్ని కాపాడుకోడానికి ఏం చేస్తున్నాం?! ఆడదాని దుఃఖం కృష్ణమ్మ భరించాల్సిందే కృష్ణా!" మెల్లిగా అన్నారు మాస్టారు.

"అందరు ఆడవాళ్ళూ భ్రమరలు కారు మాస్టారూ... పెళ్ళి పేరుతో మొగవాళ్ళు పడే హింస..." కృష్ణారావుకు జ్ఞాపక మొచ్చింది తన మనశ్శాంతి లేని పన్నెండు గదుల ఇల్లు.

"అవును కృష్ణా! కృష్ణానది పిల్ల కాలవలన్నీ ఉత్తర వాహినులౌతాయా..."

ఒక్కసారి అతని కళ్ళముందు ఆ అద్భుత దృశ్యం. ఉత్తర వాహిని కృష్ణ.... అక్కడ కృష్ణ ఎంత ఒద్దికగా, అందంగా, అద్భుతంగా వుంటుంది? కొండల గుండెల మధ్యగా.. అడివి తల్లి పాపడి చేరులా కృష్ణమ్మ.

కానీ ఆ శిథిలాయాలు, ఆ అడవి పూవుల మధ్య చిక్కడిపోయిన, వెన్నెల వాలర మధ్య మెరిసే పిచ్చి కృష్ణమ్మ అందాలు ఎవరికి కావాలి?! అరుదైన ఆ ప్రత్యేకత... అది భరించడం. ఎంత కష్టం?!

మెల్లిగా చెయ్యెత్తి దణ్ణం పెట్టాడతను.

అది కనబడని ఉత్తరవాహినీ దేవికో, దానివెనకాల సర్వేశ్వరత్వానికో, ఆ రెండూ ప్రతిఫలించిన స్త్రీ మూర్తికో.... ఆ అమరేశ్వరుడికే తెలియాలి!! "రండి మాస్టారూ వెడతాం" కృష్ణను వదిలి లేవారిద్దరూ.

కెరటాలనుంచి
ఒకపాఠం

ఎంతోకాలంగా...
తీరాన్ని దాటాలని,
కెరటాలు
చేసిన ప్రయత్నమే—
ఉ ప్పెన!

—ఎల్.భూదేశ్వరరావ్